




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం| 10 అక్టోబరు 2025

పేజీలు 8


### కర్నూలు నూతన జేసీగా

## నూరుల్ కోమర్ నియామకం



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఐఏ ఎస్ బదిలీల్లో భాగంగా కర్నూలు నూతన జాయింట్ కలెక్టర్‌గా నూరుల్ కోమర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం కర్నూలు జెసిగా పనిచేస్తున్న డా.బి నవ్యను బదిలీ చేసి నూరుల్ కోమర్‌ను నియమించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన నూరుల్ కోమర్ 2020 ఐఏఎస్‌గా నియమితులై మొదటగా కర్నూలు అసిస్టెంట్ కలెక్టర్‌గా 2021-22 మధ్య సుమారు

మిగతా 2లో

## నంద్యాల జాయింట్ కలెక్టర్ బదిలీ

- నూతన జాయింట్ కలెక్టర్‌గా కొల్లబత్తుల కార్తీక్



జాయింట్ కలెక్టర్ కొల్లబత్తుల కార్తిక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో:** నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌ను బదిలీ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన జాయింట్ కలెక్టర్‌గా కొల్లబత్తుల కార్తిక్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. గత ఏడాది ఆగస్టులో జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన విష్ణు చరణ్ తక్కువ కాలంలోనే ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చారు. ఆయనను సామాజిక సంక్షేమ శాఖ

మిగతా 2లో


### శ్రీశైలం భూగర్భ విద్యుత్ కేంద్రం 4వ యూనిట్లో

## మళ్లీ సాంకేతిక సమస్య

- ప్రారంభించిన 10 గంటల్లోపే మొరాయించిన స్టేటార్..?



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం నాలుగో యూనిట్లో మరోసారి సాంకేతిక సమస్యతో తలెత్తింది. యూనిట్ను పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతుందని జెన్కో ఇంజ నీర్లు అంటున్నారు. 2020 ఆగస్టు 20న షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదం సంభవించి నాలుగో యూనిట్ కాలిపోగా, తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన తెలిసిందే..ఢిల్లీకి చెందిన ఓ ఇంజనీరింగ్ కంపెనీ ఈ యూనిట్ మరమ్మతు పనులు చేపట్టింది. 2021 సెప్టెంబరులో పనులు ప్రారంభించి 2023 జూలై నాటికి పూర్తి చేసి జెన్కోకు అప్పగించింది. ఆదే నెల 17న నాలుగో యూనిట్ను ప్రారంభించి గ్రిడ్కు అనుసంధా నం చేశారు. 2023 ఆగస్టు 17న స్టేటార్ వైం డింగ్ బార్స్లో షార్ట్ సర్క్యూ ట్ తో మరోసారి మంటలు చెలరేగి యూనిట్ కాలిపోయిం ది. గత సంవత్సరం నుంచి మళ్లీ మరమ్మతు పనులు ప్రారంభించి చైనా నుంచి స్టేటార్ బార్స్ను తెప్పించి బిగించారు. ఏడాది పాటు మరమ్మతు పనులు కొనసాగగా..2న విజయదశమి రోజున రాత్రి పూజలు నిర్వహించి ప్రారంభించారు. పది గంటలు తిర గకుండానే సాంకేతిక సమస్యలతో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. స్టేటార్ మొరాయించడంతో సమస్య మొదటికొచ్చిందని సమాచారం. సాంకేతిక సమస్యలు, ప్రమాదాలను ముందుగా గుర్తించేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెన్సార్లు పనిచేయడం లేదని తెలుస్తోంది. ఎక్కడ లోపంజరిగింది..తదుపరికార్యాచరణ ఏమి చేయాలనే దానిపై అధికారులు, కంపెనీ ప్రతినిధులు చర్చించుకుంటున్నారు.



## పీఎం పర్యటన విజయవంతం చేద్దాం

- రవాణాకి సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేసుకోవాలి
- అగ్నిమాపక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- మెడికల్ క్యాంపులు,గ్యాలరీలు ఏర్పాటు చేసి డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి
- పారిశుద్ధ్యం పనులు షిఫ్ట్ వారిగా 11వ తేదీ రాత్రి నుండి ఏర్పాటు చేసుకోవాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ .ఏ.సిరి



మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా మండలంలోని నన్నూరు టోల్ గేట్ సమీపంలో ఉన్న రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పిఎం పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా అధికారులతో సమీక్ష

మిగతా 2లో

### కర్నూలుకు చేరుకున్న క్యాన్సర్ నివారణ అవగాహన

## సైకిల్ యాత్ర



2లో

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన

## టీజీ.వెంకటేష్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయోధ్యలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.

## ఎప్పటి లాగే కాంగ్రెస్‌లో కుమ్ములాట

- నంద్యాల జిల్లా అధ్యక్షుడి పై దాడి చేసిన కర్నూలు మాజీ అధ్యక్షులు



2లో

లక్ష్మీనరసింహ యాదవ్‌ను లాగేస్తున్న మాజీ అధ్యక్షుడు

## ప్రధాని పర్యటనకు పకడ్బందీగా భద్రత

- ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన కర్నూలు రేంజ్ డిఐజి,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ



6లో

ఏర్పాట్లపై చర్చిస్తున్న డిఐజి, కలెక్టర్, ఎస్పీ

## కర్నూలు నూతన జెసిగా నూరుల్ కోమర్ నియామకం

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది కాలం పని చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వంలో అసిస్టెంట్ సెక్రట రీ 2022 మే,రెండు నెలల తర్వాత పార్వతీపురం (సబ్ కలెక్టర్‌గా 2022 జూల్– 2022 అక్టోబరు)గా మూడు నెలలు ఆపై రెండేళ్లు (2022 జూలై–2024జూలై) డిప్యూటీ సెక్రట రీగా కేంద్ర ప్రభుత్వానికి తన సేవలను అందించారు. 2023ఆగస్టు నుండి 2024జూలై వరకు టెక్కలి సబ్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ ప్రస్తుతం కర్నూలు ప్రాంతానికి ఆయన జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు.

## నంద్యాల జాయింట్ కలెక్టర్ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సెక్రటరిగా నియమించారు. పోస్టింగ్ కోసం వేచి ఉన్న కార్తిక్‌ను నంద్యాల జాయింట్ కలెక్టర్‌గా నియమించారు.

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మ హత్య

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**

కడుపునొప్పి తాళలేక పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్యకుపాల్పడి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, మృతి చెందినట్లు సిఐ గంగాధర్ తెలిపారు. గురువారం సిఐ తెలిపిన వివరాల మేరకు మండలంలోని ములుగుందం గ్రామానికి చెందిన చంద్రశేఖర్(30) గత కొన్ని నెలల నుంచి కడుపునొప్పి ఉండడంతో తీవ్రంగా బాధపడేవాడు. బుధవారం ఇంట్లోని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, వెంటనే గుర్తించి కుటుంబ సభ్యులు ఆదోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించగా గురువారం చికిత్స పొందుతూ, మృతి చెందినట్లు సిఐ సూచించారు. మృతుడి భార్య హరితమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**కాంట్రాక్టు ఉద్యోగ ప్రకటన**

నంద్యాల జిల్లా 220KV సబ్ స్టేషన్, బేతంచెర్ల మరియు Malyala, 132 KV టెలికాం శ్రీశైలం CBD Gang, శ్రీశైలం, AP Transco నందు పొరుగుసేవ పద్ధతిలో పనిచేయుటకు అవుట్ సోర్సింగ్ సిబ్బంది కావలెను.

High skilled qvalification:- Diploma (E.E.E), CBD Gang:10th Class, Skilled : I.T.I Electricals, I.T.I Elactricals & Elctronics and Telecom పైన తెలిపిన చోట్ల కేవలం అవుట్ సోర్సింగ్ పద్ధతిలోనే నియమించబడును. ఇది కేవలం తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని మార్పు చేయుటకు గాని పూర్తిగా రద్దు చేయుటకు గానీ కాంట్రాక్టర్ కే ఉండును. అభ్యర్థులు వారి బయోడేటా, ధృవీకరించిన విద్యార్హత పత్రములతో మీ సేవ ద్వారా జారీ చేయబడిన ఇతర ధృవ పత్రములవలన జతచేసి కవర్ పైన ఉద్యోగం పేరు వ్రాసి సీల్డు కవరు ద్వారా క్రింద తెలిపిన అడ్రసుకు పంపవలెను స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ROR- Points
220KV SS, బేతంచెర్ల High Skilled, 1.BC-B (W), 2.OC (w), 3.OC, 4.SC. Skilled 1.OC, 2.SC (W), 3.OC, 4. BC-B (W)
220KV SS, Malyala I.T.I 1.OC (W),
CBD Gang, శ్రీశైలం, High Skilled 1.BC (D), 2. OC
132 KV టెలికాం, శ్రీశైలం I.T.I OC (Electricals & Electornic)
CBD Gang వారు 220KV, 132 KV Towers ఎక్కు సామర్థ్యం ఉండాలి. మీ యొక్క ధరఖాస్తులు 17.10.2025 తేదిలోపు ఈ క్రింది అడ్రస్సుకు అందజేయగలరు.

The circle inspector, A.P.T.S Office of the SE/operation) A.P.S.P.D.C.L/Kurnool-518003.AP.

M/s Katakam Infra Projects PVt., Ltd. & ఎస్. లక్ష్మిరెడ్డి,
సెల్ : 9963511234

## ఘనంగా మండలస్థాయి క్రీడా పోటీలు

**సంజామలమేజర్,న్యూస్ః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాణాల నందు సంజామల మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ పోటీలు ఘనంగా ప్రారంభమైనవి. కార్యక్రమంలో అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు వెంకట రమణా రెడ్డి మరియు ఈశ్వరయ్య పాల్గొన్నారు. అలాగే విశిష్ట అతిథులుగా కాణాల గ్రామ పెద్దలు కేశవ రెడ్డి మరియు సంజామల గ్రామ పెద్దలు మల్కి హుసేన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ శాస్త్రీ అధ్యక్షతన మండల క్రీడా సమన్వయకర్త భాషా వారి ఆధ్వర్యంలో జరిగినవి. విశిష్ట అతిథులు చేతులమీదుగా క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. పోటీలలో సుమారుగా 200మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులకు వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, ఛెస్, యోగా మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు తదుపరి డివిజన్‌స్థాయిలో పోటీలో పాల్గొంటారని క్రీడా సమన్వయ కర్త భాష తెలిపారు.

## కర్నూలుకు చేరుకున్న క్యాన్సర్ నివారణ అవగాహన సైకిల్ యాత్ర

**- కాశీ నుంచి కన్యాకుమారి వరకు వైద్యుల సాహస సైకిల్ యాత్ర**

**వైద్యుల సాహస సైకిల్ యాత్రకు స్వాగతం చెప్పిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ప్రజలను పీడిస్తున్న క్యాన్సర్, బోన్ క్యాన్సర్ నివారణకు ప్రజల్లో అవగాహన పెంచి చైతన్యం కలిగించేందుకు యువ వైద్యుల సాహస ప్రయత్నం గొప్పదని, అందులో ఐదు మంది యువ మహిళా కూడా సైకిల్ తొక్కుతూ పాల్గొనడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి (కాశీ ) నుంచి తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి వరకు 15 మంది యువ వైద్యులు, అందులో 5 మంది యువ మహిళా వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేస్తూ బోన్ క్యాన్సర్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గురువారం కర్నూలు నగరంకు చేరుకున్నారు. సుమారు 3వేల కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కుతూ కర్నూలు టోల్ ఫ్లాజా వద్దకు చేరుకోగానే నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సాహస వైద్య బృందంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బిపి,షుగర్ కన్నా క్యాన్సర్ వ్యాధి ప్రజలను పీడిస్తుందని, కర్నూలు జిల్లాలో అత్యధిక క్యాన్సర్ వ్యాధిగ్రస్థులు ఉండడం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరు క్యాన్సర్ జబ్బుతో భాద పడుతున్నారని, కలుషిత ఆహారం, వాతావరణంలో మార్పుల వల్ల క్యాన్సర్ జబ్బులు వస్తున్నాయని, ముందు శరీరంను పరీక్షించి వ్యాధి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్ వద్ద చికిత్స చేయించుకోవాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనలు చేశారు. కాన్సర్, బోన్ క్యాన్సర్ వ్యాధి నుంచి ప్రజలు మీకు మీరే కాపాడుకోవాలని, ప్రభుత్వం అందించే ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని, ముందుగా గుర్తిస్తే వ్యాధి పెరగకుండా అదుపు చేసుకోవచ్చని, వ్యాధిని నివారించుకోవచ్చని, దేశ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యులు సాహస సైకిల్ యాత్ర చేయడం గొప్ప విషయం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కాశీ నుంచి కన్యాకుమారి వరకు సాహస సైకిల్ యాత్ర చేస్తున్న 15 మంది వైద్య బృందం, వారి సహాయకులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కర్నూలులోని ఆమె ఇంట్లో గురువారం రాత్రి బస ఏర్పాటు చేశారు. కర్నూలు టోల్ ఫ్లాజా వద్ద వైద్య బృందంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరితో పాటు కర్నూలు డీ ఎస్ పి మహబూబ్ బాషా, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల పుల్లారెడ్డి, వేముల శ్రీధర్ శెట్టి, రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ, నాగభూషణం, గణేష్, కిషోర్ తదితరులు స్వాగతం పలికి కన్యాకుమారి వరకు మీ సాహస యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంటి వరకు వారి వెంట వచ్చారు.

## ఎప్పటిలాగే కాంగ్రెస్‌లో కుమ్ములాట

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఎప్పటిలాగానే సమావేశం అంటే కుమ్ములాటే అన్నరీతిలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీలో భారీ గొడవలు చోటు చేసుకున్నాయి. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓట్ దొంగ–గద్దె దిగు సంతకాల సేకరణతో పాటు, జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు బాబురావుతో పాటు తన వర్గీయులు ప్రస్తుత ఇంచార్జ్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్‌పై దాడి చేశారు. ఎప్పుడు సమావేశం జరిగినా గొడవలతోనే ప్రారంభమై జిల్లా అధ్యక్ష పదవి కోసం రాష్ట్ర నాయకుల ముందు పరువు పోగొట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. కాంగ్రెస్ నాయకులు మూడు వర్గాలుగా విడిపోయి జిల్లా అధ్యక్ష పదవి కోసం ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా సమీక్ష సమావేశంలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడమే కాకుండ భౌతికంగా కూడా దాడులకు దిగడంతో అక్కడికొచ్చిన కార్యకర్తలు, అభిమానులు నాయకుల తీరు మారదా అని ఆశ్చర్యానికి గురవుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు తన పేరు మీదకు మార్చుకుని డబ్బు కాజేస్తున్నాడని అధిష్టానానికి లక్ష్మి నరసింహ యాదవ్, బాబురావులు ఫిర్యాదు చేశారు. ఆ సీటు ఖాళీ కావ డంతో ప్రస్తుత నగర అధ్యక్షులుగా కొనసాగుతున్న మైనార్టీ నాయకులు జిలాని బాషా కొంతకాలంగా అధ్యప పదవి కోసం కుట్రలు చేసి మైనార్టీ వర్గాన్ని తనవైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేశాడు. గతంలో ఏఐసిసి రాష్ట్ర నాయకురాలు షర్మిలరెడ్డి ముందే గొడవ పడడంతో షర్మిలారెడ్డి జిలాని బాషాను మందలించి ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించింది. అయితే ప్రస్తుతం ఆ సీటు కోసం బాబురావు, లక్ష్మి నరసింహ యాదవ్‌ల మధ్య కుమ్ములాట మొదలై ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడం జరిగింది. ఈ దాడి ఎటు నుండి ఎటువైపు వెళ్తుందోనని సీనియర్ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఈ విషయమై రాష్ట్ర అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

## రాజకీయ లబ్ధి కోసం వైసీపీ పార్టీ ఆరాచకాలు

**పత్తికొండ,మేజర్ న్యూస్ :** రాజకీయ లబ్ధికోసం వైసీపీ పార్టీ ఆరాచకాలు సృష్టిస్తున్నారని టీడీపీ ఎస్సీసెల్ కార్యదర్శులు బోనాల కాశి గోపాలం, ఉచ్చీరప్పలు పేర్కొన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్‌కు పాలాభిషేకం చేసి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం వెదురుకుప్పంలో కొంతమంది రౌడీమూకలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి రాష్ట్రంలో అలజడి సృష్టించాలని కుట్రలు పన్నడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కె.ఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో దళితుల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి కోసం ఆరాచకాలు సృష్టించాలని జగన్ పన్నిన కుట్రలు ప్రజలకు తెలుసు అన్నారు. రాబోయే కాలంలో వైసీపీ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు. తెదేపా సీనియర్ నాయకులు ఆంజనేయులు, కాకి నెట్టేకల్లు రామన్న, కొత్తిమీర గంగన్న, మధు, హోసూరు వీరేష్, పాల్గొన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. హెలిప్యాడ్‌కు సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్‌అండ్‌బి ఎస్ఈతో కలెక్టర్ ఆరా తీశారు. ఆర్‌అండ్‌బి ఎస్ఈ మూడు హెలిప్యాడ్‌లను ప్రధాని కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రావెల్ మెటల్ లేయర్ బిటి లేయర్స్ వేయాల్సి ఉందని, పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని, అలాగే హెల్ప్ యార్డ్ నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేస్తామని వివరించారు. అనంతరం 11పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలగించే పనులు లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11వ తేదీ నాటికి పూర్తి చేయాలని, పార్కింగ్ ఇంచార్జ్‌లుగా ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ పంచాయతీ రాజ్ ఎస్ఈ, హౌసింగ్ పిడి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈలను కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్‌ప్రదేశంలో మెడికల్ క్యాంప్, పబ్లిక్ అడ్రస్, సిస్టం, ఫైర్ ఇంజన్, టాయిలెట్, అంబులెన్స్, తాగునీరు ఏర్పాటు చేయాలని, వాటికి ప్లేసులు రిజర్వ్ చేసి పెట్టుకోవాలన్నారు. పార్కింగ్ ఏరియా వెన్యూ, రోడ్డు రూట్, ఫుడ్ లొకేషన్ ప్రదేశాలను బాగా కనిపించే విధంగా పెద్ద పెద్ద సైన్ బోర్డులను పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. టాయిలెట్ వాటి గురించి మున్సిపల్ కమీషనర్‌ను ఆరాతీశారు. ఇప్పటిదాకా 94టాయిలెట్‌లను పెట్టడం జరిగిందని, 15వ తేదీ నాటికి అన్ని టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు కమీషనర్ వివరించారు. 12వ తేదీ లోపు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమైనా ఉంటే తెప్పించుకోవాలని, 14వ తేదీన రిహార్సల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. 11వ తేదీ నుండి రాత్రి కూడా షిఫ్ట్‌లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఓను కలెక్టర్ ఆదేశించారు. 16న ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మూడు ట్రాక్టర్లను పెట్టి నార్మ్స్ ప్రకారం శానిటేషన్ సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగేబస్సుల్లోప్రజలకు భోజనాలు అందించడంతో పాటు తాగునీరు బాటిల్‌లను అందచేయాలని డిఎస్ఓను ఆదేశించారు. నన్నూరు టోల్ ప్లాజా దగ్గర నుండి 8అప్రోచ్ రోడ్ల దగ్గర పాయింట్లు ఏర్పాటు చేసుకుని ప్రజలకు తాగునీరు, మజ్జిగ అందచేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. పార్కింగ్ ప్రదేశాల్లో రెండు అంబులెన్స్‌లు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, గ్యాలరీలలో ఎంబిబిఎస్ డాక్టర్‌తో పాటు పారా మెడికల్ స్టాఫ్‌ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ గుర్తించిన 4ఆసుపత్రుల్లో కావలసిన పరికరాలు, అవసరమైన ఎమర్జెన్సీ మందులు ఉన్నాయా లేదా వెరిఫై చేసుకోవాలన్నారు. 12వ తేదీ నాటికి 20, 10 బెడెడ్ ఆసు పత్రులను సిద్ధం చేయాలని మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ డాక్టర్లను స్పెషల్ లిస్ట్ డాక్టర్లను మెడికల్ సిబ్బంది ఆసుపత్రిలో ఉండాలన్నా రు. కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజ్‌కి కుడివైపున ఏర్పాటు చేయాలని విద్యా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. 16న అవసరమైన ఫైర్ ఇంజన్ వాహనాలను కూడా ఏర్పాటు చేయాలని, ప్రస్తుతానికి ఒక మినీ ఫైర్ ఇంజన్ వాహనాన్ని నన్నూరు టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేయాలని అగ్నిమాపక శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తాత్కాలిక ఆసుపత్రుల్లో విద్యుత్ సౌకర్యం, అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో లైటింగ్ పనులు పూర్తి చేయాలని ఏపిఎస్‌పి డిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెసి డా. నవ్య, ఏపి ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ ఏపిఐఐసి మంతెన రామరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్‌అండ్‌బి ఎస్‌సి మహేశ్వర్ రెడ్డి, కమీషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాల చంద్రారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.



బహిరంగ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్



ఏర్పాట్లపై ఆరాతీస్తున్న కలెక్టర్

# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడా దుస్తులతో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలచెరురు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేసి పదవి విరమణ అయిన శ్రీనివాసులు విద్యార్థులకు క్రీడా దుస్తులు వితరణగా అందజేసారు. పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధి కొరకు పదివేల రూపాయల విలువచేసే క్రీడా దుస్తులను గురువారం ప్రధానోపాధ్యాయులు జె.వి సుబ్బరాయుడు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి, రాష్ట్ర స్థాయికి మరియు జాతీయస్థాయికి ఎంపిక అవ్వాలని విద్యార్థులను కోరారు . అనంతరం క్రీడా దుస్తులను వితరణ చేసిన దాతను హెచ్ఎం సుబ్బరాయుడు,పిడి దాదాపీర్,ఉపాధ్యాయులు ఏవి సుబ్రమాణ్యం,సుబ్బలక్షుమ్మ, నాగేశ్వరరెడ్డి,విద్యార్థి బృందం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి - మాజీమంత్రి బుగ్గన

**- ప్రజల ఆశీర్వదంతోనే నియోజకవర్గ అభివృద్ధి**



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి,చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్, మండల కన్వీనర్ తిరుమలేశ్వరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 12 వార్డుల నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ భవిష్యత్ లో జరిగే ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించాలని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలు వైఫల్యాలను వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో నియోజక అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రజల ఆశీర్వదంతో గత వైసిపి ప్రభుత్వంలో డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశామని అన్నారు.గత ప్రభుత్వంలో నిర్మించిన ఐటీఐ,ఎం ఎస్ ఎం ఈ నేటి పూర్తి కాలేదని అన్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి వాటర్ గ్రిడ్ ద్వారా నీటి ఎద్దడి నివారణకు రూ. 350 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు నేటికి పూర్తి చేయకపోవడం దారుణమని,నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రహదారులను ఏర్పాటు చేసినవైసీపీదేనని అన్నారు.స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాబురెడ్డి,చంద్రారెడ్డి,మూర్తుజవాలి, మద్దిలేటిస్వామి మాజీ చైర్మన్ రామచంద్రుడు,మురళీకృష్ణ, కౌన్సిలర్లు ఇబ్రహీం, మదుకుమార్,సర్పంచ్ లు కోడె వెంకటేశ్వర్లు,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిఎంది చీటింగ్ పాలన

★బాబుపాలనంతా మోసపూరితం
★ఏనాడు ఇచ్చిన హామీలు నేరవేర్చలేదు
★బాబుషూరిటీ మోసం గ్యారంటిలో,, మాజీ ఎంపి బుట్టా



బాబు పాలనపై ప్రతులను చూపుతున్న దృష్యం

**నందవరం, మేజర్న్యూస్ :** రాష్ట్రాన్ని నాలుగుసార్లు పాలన అందించిన సీనియర్ సిఎం రాష్ట్రప్రజలకు చీటింగ్ పాలన అందించడం మానుకోలేదని , ఏనాడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రజలకు మోసపూరిత పాలన అందించడం పరపాటిగా మార్చుకున్నారని కర్నూలు పార్లమెంట్ మాజీ సభ్యురాలు బుట్టారేణుక తీవ్రస్థాయిలో మండి పడ్డారు. బాబుషూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమంలో బాగంగా నందవరం మండలం మాచాపురం గ్రామంలో ఆమె ఇంటింటా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉద్దేసించి మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలుకు సాద్యం కాని హామీలు అందిచి కుర్చిలో కూర్చున్నాక ప్రజలను విస్మరించడం టిడిపి పాలనకులకు వెన్నుతోపెట్టిన విద్యగా మార్చుకున్నారని విమర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత తొలి ముఖ్యమంతిగా గద్దెను ఎక్కిన చంద్రబాబు నాడు రైతు రుణమాఫి, డ్వాగ్రారుణమాఫిని చెయ్యకుండా రైతులను, మహిళలను నిండా ముంచారని గుర్తుచేశారు. 2019.. 2024 వరకు జగనన్న అధికారంలోకి వచ్చి రెండేళ్లు కరోనా ఉన్నా ఇచ్చిన హామీలు, సంక్షేమం అందించారన్నారు. ఐదేళ్లు ప్రజారంజక పాలన అందిస్తే మళ్లీ 2024 ఎన్నకల్లో పోత్తుల బాబు పొత్తుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చెయ్యడానికి ఏడాదిన్నర అయినా యువతకు నిరుద్యోగబృతి, 18 ఏళ్లు నిండిన మహిళలకు 100 వందల నెలనెల చేయుత, బడుగులకు 50 ఏళ్లకే పెన్షన్ , అందించలేక పోయ్యారన్నారు. సూపర్ హిట్ అంటూ సూపర్ఫట్ సంబారాలు మాత్రం చేసుకున్నారని దుయ్యబట్టారు. గ్యాస్బండ, పెన్షెన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు అంటూ మహిళలకు అరకొరగా అందిస్తూ బురిడి కొట్టించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కెఆర్ మురారి రెడ్డి, కెఆర్ లక్ష్మికాంతరెడ్డి, కెఆర్ రామకోటిరెడ్డి, విరుపాక్షిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సావిత్రమ్మ, అతావుల్లా, రమేష్ , ప్రభాకర్, కోటేష్, కిష్టప్ప, గాలెన్న.నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పర్యటనను జయప్రదం చేయాలి



కడియాల గజేంద్ర గోపాల్ నాయుడు

**గూడూరు మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనకు బిజెపి శ్రేణులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని గురువారం గూడూరు పట్టణ బిజెపి నాయకుడు కడియాల గజేంద్ర గోపాల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో పర్యటించనున్నారన్నారు. జీఎస్టీ, పారిశ్రామిక రంగం అభివృద్ధి బహిరంగ సభ ద్వారా ప్రజలకు ప్రధాని వివరించనున్నారన్నారు. నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోని రాగ మయూరి ప్రాంగణంలో చేపట్టిన బహిరంగ సభకు కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి బిజెపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నరాల జయ చంద్రా రెడ్డి మృతికి కళారాధన నివాళి



నరాల జయ చంద్రారెడ్డి(ఫైల్)

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలు అందించిన నరాల జయ చంద్రారెడ్డి బుధవారం హైదరాబాదులో మృతికి కళారాధన నంద్యాల సాంస్కృతిక సంస్థ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల సిటీ కేబుల్ కు అనేక సంవత్సరాలు మేనేజింగ్ డైరెక్టర్ గా జయ చంద్రా రెడ్డి నంద్యాల పట్టణంలో కేబుల్ టీవీ ప్రసారాలు విస్తృత కావడంలో విశేషంగా సేవలు అందించారని గుర్తు చేశారు. దసరా ,సంక్రాంతి పండుగల సందర్భంలో కేబుల్ టీవీ ఆధ్వర్యంలో, కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం సహకారంతో కళారాధన నిర్వహణలో అనేక సంవత్సరాలు ముగ్గులు, దసరా శక్తి వేషాలు, మహిళలకు ప్రత్యేకమైన శిరోజాలంకరణ, మెహందీ, పుష్పాలంకరణ, వంటల పోటీలు, యువతకు శాస్త్రీయ ఆధునిక నృత్య పోటీలు నిర్వహించి సాంస్కృతిక కళారంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు.దసరా శక్తి వేషాలను నంద్యాలలో పునరుద్ధరించి అనేక సంవత్సరాలు నిర్వహించారని, ఇటీవల దసరాకు ముందు కూడా హైదరాబాదులో అనారోగ్యంతో ఉన్న సమయంలో కూడా దసరా శక్తి వేషాల పోటీల గురించి ఆసక్తి కనపరిచారని తెలిపారు.వ్యక్తిగతంగా కూడా మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని,కుటుంబ సభ్యులకు భగవంతుడుమనోధైర్యాన్నిప్రసాదించాలనికళారాధనతరపున ప్రార్థిస్తున్నామన్నారు.

# ఉపాధ్యాయులకు బోధనేతర యాప్ల పని భారాన్ని తగ్గించాలి

**– ఏపీ ఉపాధ్యాయ సంఘం**



సభ్యత్వ నమోదు చేస్తున్న సంఘం నాయకులు

**ఉయ్యాలవాడ, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని హరివరం జడ్పీ హైస్కూల్లో సంఘం జిల్లా కోశాధికారి శ్రీపతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు గత మార్చి, జూన్లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బోధనేతర యాప్లను పని భారాన్ని తగ్గించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిపోయినప్పటికీ ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు 4 డీఏలు రావాల్సి ఉండగా ఏ ఒక్కటిగానీ మంజూరు చేయకపోవడం బాధాకరమని అన్నారు. పీఆర్సీకి కొత్త చైర్మన్ను ప్రకటించి మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు. 2022 సంవత్సరంలో ఇవ్వాల్సిన సరెండర్ లీవ్ల ఎన్క్యాస్మెంట్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోవెలకుంట్ల మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంజామల నాయకులు చంద్ర పుల్లారెడ్డి, రుద్రవరం నుంచి కె. రాజశేఖర్రెడ్డి, పాల్గొన్నారు.

# నేటి నుండి మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలానికి చెందిన ఎస్.జి.ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు అక్టోబర్ 10న నిర్వహించినట్లు వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులువీర రాఘవయ్య గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ, ప్రవేట్ యాజమాన్య పాఠశాలల లోని విద్యార్థిని విద్యార్థులు అందరూ ఈ క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆయనతోపాటు పీఈటీ మాస్టర్ రాణి ఉన్నారు.

# అంతరించిపోతున్న తపాల వ్యవస్థను కాపాడుకోవాలి

**కోడుమూరు, మేజర్న్యూస్ :** అంతరించిపోతున్న తపాలా వ్యవస్థను మనమందరం కలిసి కాపాడుకోవాలని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కోడుమూరులోని నాగార్జున విద్యానిలయంలో ప్రపంచ తపాలా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, నాగార్జున విద్యానిలయం కరస్పాండెంట్ నాగార్జున యాదవ్లు పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ తపాలా వ్యవస్థ అంతరించిపోకుండా ప్రతిఒక్కరూ కలిసి కాపాడుకోవాలని అందరికీ పిలుపునిచ్చారు. 1874లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ (యుపియు) స్థాపన వార్షికోత్సవం సందర్భంగా 1969లో దీనిని ప్రకటించారన్నారు. ప్రస్తుత ఇంటర్నెట్, తక్షణ సందేశ సేవల యుగంలో పోస్టల్ సేవలు కొంచెం వాడుకలో లేనట్లు అనిపించవచ్చని అయితే ఒక ప్రాంతం యొక్క కనెక్టివిటీలో పోస్టల్ వ్యవస్థ ఒక ముఖ్యమైన భాగం అని ఆయన వివరించారు. పూర్వం మానవులు తపాల వ్యవస్థను ఎలా ఉపయోగించే వారు, పోస్టల్ కార్డును, తపాలా బిళ్లలను విద్యార్థులకు చూపించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రవితేజ, ఉదయ్, లక్ష్మన్న, వెంకట రమణ, రవిప్రకాష్, భారతి పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

# బాణసంచా గోడౌన్ నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసుకోండి



**డోన్, మేజర్న్యూస్ః** దీపావళి పండుగను పురస్కరించుకొని బాణసంచాను విక్రయించేందు కు వ్యాపారులు బాణాసంచాను నిల్వ చేసే గోడౌన్ల వద్ద జాగ్రత్తలు తీసుకొని ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డోన్ డిఎస్పి శ్రీనివాసులు బాణసంచా నిర్వహకులకు సూచించారు. గురువారం డోన్ రూరల్ పోలీస్స్టేషన్ పరిధిలో గల మండల పరిధిలోని ధర్మవరం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బాణసంచా గోడౌన్ను డోన్ డిఎస్పి శ్రీనివాసులు, రూరల్ ఎస్సై మమతలు పరిశీలించారు. ఈ సందర్భంగా డోన్ డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ బాణసంచాను నిల్వ ఉంచిన గోడౌన్ల చుట్టూ ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బాణసంచాను విక్రయించే సమయంలో కూడా అన్ని జాగ్రత్తలు పాటించి అగ్నిప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్వహకులకు సూచించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి చరణ్



విద్యార్థి చరణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ అధికారి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు హెచ్ఈసి నందు విద్యను అభ్యసిస్తున్న ఎం. చరణ్ ఈనెల 8వ తేది బుధవారం చిన్నటేకూర్‌లోని ఏపిఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల నందు జరిగిన కబడ్డీ పోటీలలో కర్నూలు జిల్లా జట్టుకు విద్యార్థి ఎం.చరణ్ ఎంపికైయ్యాడు. రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికైన చరణ్‌ని గురువారం ప్యాపిలి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ అధికారి నవీన్‌పాఠీ, కళాశాల అద్యాపకులు అభినందించారు .

# శ్రీ మఠంలో ఘనంగా స్వర్ణ పల్లకీ సేవ


శ్రీ మఠంలో పల్లకీసేవ నిర్వహిస్తున్న మఠం అధికారులు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వా మి మఠంలో గురువారం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం అర్చకులు జయతీర్థ, కపిల్ స్వామి, సహాయ పిఆర్‌ఓ హోన్నళ్ళి, వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తిక బృందావనాన్ని సువర్ణ(బంగారం) పల్లకీలో ఉంచి అశేష జనవాహిని, భాజాభజంత్రీల, మంగళ వాయిద్యాల మధ్య నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో ఘనంగా అంగరంగ వైభవంగా ఊరేగించారు. సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు. బంగారు పల్లకీసేవ చేయించిన భక్తులకు శ్రీ మఠం పీఠాధిపతి సుభు దేంద్రతీర్థ స్వామిజీ వారు శేషవస్త్రం, పుష్పమాల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం దివాన్ కుర్ణి జయతీర్థ అనంత, గురు, రమేష్, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుభారతికి తగ్గిన ఆదాయం

**– క్షేత్రంలో హుండీ లెక్కింపు**



హుండీ లెక్కింపులో పాల్గొన్న అధికారులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలను భారతి క్షేత్ర ఆదాయం గతంతో పోల్చితే తగ్గిందని నంద్యాల దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి తెలిపారు. గురువారం క్షేత్రంలో ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఈవో రామలింగారెడ్డి, చైర్మన్ వెంకటనాయుడు, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌ల సమక్షంలో హుండీని లెక్కించారు. మే 26 నుంచి దాదాపు ఐదు నెలల కాలానికి సంబంధించి రూ. 1.44 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గతంలో ఆరు నెలలకే రూ. 2 లక్షలకు పైగా ఆదాయం రాగా అర్చకుల వల్లే అమ్మవారి ఆదాయం తగ్గినట్లు తెలిపారు. అమ్మవారి ఆదాయాన్ని పెంచాల్సిన అర్చకులే క్షేత్ర ఆదాయానికి గండికొడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే అర్చకులపై పలు ఫిర్యాదు వచ్చాయని, వారి ప్రవర్తన మార్చుకోవాలని అన్నారు. ఇలాగే భక్తుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆలయంలో పని చేస్తున్న సిబ్బంది, పురోహితులు, ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆదాయం పెంపునకు కృషి చేయాలని అన్నారు. ఆలయంలో గత 10 సంవత్సరాల నుంచి అమ్మవారికి సంబంధించిన చీరెలు ఆలయంలో లేకపోవడంతో దేవస్థానం అధికారి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇప్పటి నుంచి ప్రతి ఒక్కటి ఒక రికార్డులో నమోదు చేసి అమ్మవారి ప్రతిష్టతను కాపాడాలని సూచించారు. హుడీ లెక్కింపులో సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం – బీజేపీ నాయకులు



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేద్దామని బీజేపీ వెలుగోడు మండల అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో స్థానిక పట్టణంలోని కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దూపాటి మురళీధర్ చౌదరి మాట్లాడుతూ 16వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటి సారిగా శ్రీశైలంలో జ్యోతిలింగం శక్తి పీఠాల దర్శనం చేసుకొని అక్కడి నుంచి ఓర్వకల్లు మండలం నన్నూరులో నిర్వహించే భారీ బహిరంగ సభలో ఎన్‌డీఏ ప్రభు త్వ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రధానమంత్రి అభిమానులు విరివిగా పాల్గొని జీఎస్‌టీ తగ్గింపు గురించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్, బీజేపీ నాయకుల పొట్ల ప్రతాప్ ఆచారి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, తిరుపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:**

నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నంద్యాల జిల్లా నందవరం గ్రామ వాస్తవ్యులు బర్రీదుల ఆదినారాయణ వారి ధర్మపత్ని సుబ్బమ్మ వారి కుమారుడు బాలాజి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25000 రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఎంపిడిఓ గారూ..ఎక్కడ స్వచ్ఛాంధ్రా.. స్వర్ణాంధ్రా..?

**-ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పలు తెప్పలుగా చెత్త చెదారం**

**-ఉపాధి పథకం చెత్తంత ఇక్కడే పారవేస్తున్న వైనం..**

**-పట్టించుకోని ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది**






**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర... స్వర్ణాంధ్ర.. పేరుతో కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేస్తోంది స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్రతోనే సాధ్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచిస్తున్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అయితే స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని గదుల్లో దుమ్ము ధూళి. ఎక్కడ పడితే అక్కడ పుస్తకాలు. ఉపాధికి సంబంధించిన పలు రికార్డులు చిత్త కాగితాలు. ఉపాదిపథకంకు సంబంధించిన కాగితాలను ప్లాస్టిక్ సంచుల్లో కుక్కి ఎక్కడ పడితే అక్కడే పారివేయడంతో గదులు అపరిశుభ్రంగా ఏర్పడింది. అంతేకాకుండా ఆగదులలో పరిశుభ్రత లేకపోవడంతో తేళ్ళు. విష పురుగులు. విషసర్పాలకు నిలయంగా మారుతోంది. అయిన ఏ అధికారి కూడా గదుల వైపున కన్నెత్తి చూడని పాపాన పోలేదని పలువురుకార్యాలయానికి విచ్చేస్తున్న ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.మరికొందరు అయితే ఎంపిడిఓ కార్యాలయంలోనే స్వచ్ఛాతాహి లేదు బయట ప్రదేశం లో స్వచ్ఛాంద్ర... స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టిన ఫలితం లేదని కేవలం అధికారులు. ప్రజాప్రతినిధులు కాని చీపురు పట్టుకుని ఊడ్చి ఉంటే ఓట్టు అని కేవలం వీరంతా ఫోటోలు ఫోజులకే పరిమితం అయ్యారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన ఎంపిడిఓ జోక్యం కల్పించి కొని కార్యాలయం లోని గదులలో పేరుకొని పోయిన దుమ్ము తో పాటు ధూళి. చెత్త కాగితాలు మూటలను తొలగించేటట్లు చూడాలని వివిధగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బట్టమేక పక్షిని కాపాడుకుందాం..మాండ్ర లింగారెడ్డి

**-అంతరించిపోయే పక్షి బట్టమేకపిట్ట**




మాట్లాడుతున్న మాండ్ర లింగారెడ్డి

**మిడుతూరు మేజర్ న్యూస్ :** రోల్లపాడు అభయారణ్యంలో బటమేక పక్షిని మళ్లీ రప్పిద్దామనిమాండ్రలింగారెడ్డి అన్నారు. గురువారం పాత్రికేయుల సమావేశం రోల్లపాడులో నిర్వహించారు రోళ్లపాడు అభయారణ్యంలో బటమేక సంరక్షణ కేంద్రం 1988లో ఏర్పాటు చేశారు.వివిధ రాష్ట్రాల్లో వివిధ పక్షులు ప్రసిద్ధిఈ ప్రాంతంలో బట్టమేక పక్షి ఉండడం చాలా అరుదు మనకు తెలియని పక్షి జాతుల్లో బటమేక పక్షి ఒకటి. బట్టమేక పక్షి ప్రధాన స్థావరం గా రోల్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం. ఈ పక్షి అంతరించిపోతుంది 1979లో బాంబేకి చెందిన శాస్త్రవేత్త సలీం అలీ దీనిని గుర్తించారు 1988లో ఇక్కడ బటమేక సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు2018 లో ఈ పక్షి ఇక్కడికి రావడం కొందరు గమనించారు. ఈ యొక్క పక్షి అంతరించిపోయే జాతులలో బట్టమేక పక్షి కూడా ఒకటని ఈ పక్షి ఒక మీటర్ పొడవు దాదాపుగా 15 కేజీలు ఉంటుందని ఇది ఎగిరే పక్షి సంవత్సరం కాలానికి ఒక గుడ్డు మాత్రమే పెడుతుంది.ఈ పక్షి గడ్డి మైదానంలో ఎక్కువగా ఉంటుందని ఇప్పుడు రాజస్థాన్ మధ్యప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాల లో150మాత్రమే ఉన్నాయని ఇప్పుడు ఆ ప్రాంతానికి మాత్రమే వచ్చి పోతుందని మాండ్ర లింగారెడ్డి అన్నారు. ఈ పక్షి రోల్లపాడు అభయారణ్యానికి రావడానికి ఈ ప్రాంతం అనుకూలంగా ఉండే దని ఇప్పుడు వాతావరణ కాలు ష్యం మరియు హై టెన్షన్స్ విద్యుత్ వైర్లు ఎక్కువగా ఉండడంతో అవి వచ్చిన ఎత్తులో ఎగిరే పక్షిగా ఉంటుందని అందుకే రావడం లేదని ఈ ప్రాంతమంతా సోలార్, ఫ్యాక్టరీస్ ఏర్పడడం వల్ల రావడం లేదని ఆయన అన్నారు ముంబై నుంచి ఈ ప్రాంతానికి శుక్రవారం సైంటిస్టులు రావడం జరుగుతుందని ఈ ప్రాంతం అభివృద్ధి పై అధికారులు నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు అందుకే రోల్లపాడుఅభయారణ్య కమిటీని ఏర్పరచినట్లు మాండ్ర లింగారెడ్డి అన్నారు ప్రతి ఒక్కరూ భాగస్వాములై బట్టమేక పిట్టనుకాపాడుకుందాం అనిమాండ్ర లింగారెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్ర యాదవసంఘం డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్ నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, టిడిపి నాయకుడు నాగస్వామి రెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు పేదలకు వరం –రేడియం నూర్


అవగాహన కల్పిస్తున్న టిడిపి సీనియర్ నాయకులు రేడియం నూర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జివిస్టిని తగ్గిస్తు నిర్ణయాన్ని తీసుకోవడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేకూరుందని, నిత్యావసర సరుకులు ధరలు తగ్గి జివిస్టి తగ్గింపు వారికి వరంగా మారిందని టిడిపి సీనియర్ నాయకులు రేడియం నూర్, అబ్దుల్లాపురం బాష, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్‌లు అన్నారు. గురురువారం జివిస్టి తగ్గింపుతో ప్రజలకు, వ్యాపరులకు ఎలాంటి మేలు చేకూరుతుందో అనే విషయాన్ని తెలియజేస్తు జివిస్టి 2.0పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు పేద, మధ్య తరగతి కుటుంబాలు కొనుగోలు చేసే సామర్థ్యం ఉండేది కాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని దృష్టిలో ఉంచుకొని జివిస్టిని తగ్గించిందని , ఇది పేద ప్రజలకు ఎంతో మేలు చేకూర్చిందన్నారు. నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు కొనే సామర్థ్యం జివిస్టి తగ్గింపుతో వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, అందుకు నిదర్శనం జివిస్టి తగ్గింపేనని అన్నారు. ప్రతి ఒక్కరు జివిస్టి పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జివిస్టిని తగ్గించిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు, వ్యాపారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీపై అవగాహన

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జివిస్టి 2.0 పై వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాల నందు వైద్యులు గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సూపర్ జివిస్టి ద్వారా అనేక రోగాలకు వినియోగించే మెడిసిన్ మందుల ధరలు తగ్గాయని, దీంతో సామాన్య, మద్యతరగతి ప్రజలకు ఊరట లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ ఎం.బాలచంద్రారెడ్డి, వైద్యులు డాక్టర్ ఎం.రాజశేఖర్, డాక్టర్ భారతీదేవి, డాక్టర్ సాహిత్యా, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ భానుమంజీర, ప్రజలు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

# డోన్ మున్సిపాలిటీకి స్వచ్ఛత అవార్డు రావడం సంతోషకరం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ పురపాలక సంఘానికి స్వచ్ఛత అవార్డు రావడం సంతోషకరమైన విషయమనీ డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీకి అవార్డు రావడంతో గురువారం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్ ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్ళి అవార్డులను ఎమ్మెల్యే కోట్లకు చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ స్వచ్ఛత అవార్డు డోన్ మున్సిపాలిటీ ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బంది కృషి, శుభ్రత పట్ల చూపిన ప్రత్యేక జాగ్రత్త


ఎమ్మెల్యే కోట్లకు అవార్డులను చూపిస్తున్న కమీషనర్, వైస్ చైర్మన్‌లు

లకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పట్టణాన్ని మరింత శుభ్రమైన, ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ప్రసాద్‌గౌడ్, వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్‌లు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా స్వచ్ఛత అవార్డు సాధించేందకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డోన్ ఎమ్మెల్యే కోట్ల నిరంతర కృషి వల్ల పట్టణంలో నేడు శుభ్రతను నిలబెట్టడంతో పాట ట్రాఫిక్ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించగలిగామన్నారు. ఈ కృషికి ఫలితంగా భారతదేశం ర్యాకింగ్‌లో డోన్ మున్సిపాలిటీ 440వ స్థానంలో స్వచ్ఛత అవార్డు లభించిందన్నారు. ఈ అవార్డుతో కేంద్రం నుండి డోన్ మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత నిధులు సమకూరేందుకు ఎంతో ఆస్కారం ఉందన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం అన్ని గ్రామాల గ్రామ రెవిన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు డిజిటల్ అసిస్టెంట్ ల ఆధ్వర్యంలోపంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు గురువారం మండలకేంద్రంలోని బుర్రరెడ్డిపల్లె గ్రామారెవెన్యూ అధికారి నారాయణ స్వామి ఆధ్వర్యంలో కార్డుదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేశారు మండలంలో 8341పాత రేషన్ కార్డులకు ఇప్పటివరకు 2857స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి చేసినట్లు తహసీల్దార్ సుభద్ర తెలిపారు మిగిలిన స్మార్ట్ కార్డులను పంపిణి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపి 100%పంపిణి కి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.గ్రామరెవిన్యూఅధికారినారాయణస్వామి,డీలర్‌మునయ్యలబ్ధిదారులు పాల్గొన్నారు

# నవ భారత రాజకీయ శాస్త్రవేత్త కాన్షిరాం

**:- ఘనంగా కాన్షిరాం 19వ వర్ధంతి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నవ భారత రాజకీయ శాస్త్రవేత్త మాన్యశ్రీ కాన్షిరాం అని బిఎస్‌పి నాయకులు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ సైంటిస్టు కాన్షిరాం 19వ వర్ధంతి సభను గురువారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు బిఎస్‌పి సీనియర్ నాయకులు మోజెస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిఎస్‌పి సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాన్షిరాం అడుగుజాడల్లో నడిచిన రెడ్డిపోగు డేవిడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు శేషఫణి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, దళిత సమాఖ్య


పాల్గొన్న నాయకులు


మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్, బామ్ సేఫ్ మాజీ జిల్లా నాయకులు అమర్‌నాథ్, బిఎస్‌పి సీనియర్ నాయకులు రామశేషయ్య, సీనియర్ దళిత నాయకులు పల్లె నాగరాజు, సీనియర్ నాయకులు విజయ కుమార్, తిప్పన్నలు హాజరయ్యారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే, భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారంను సాధించే ఏకైక లక్ష్యంతో కాన్షిరాం 1984 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని కొనియాడారు. పార్టీ స్థాపించిన అనతికాలంలోనే 1993లో దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కు అంటరాని కులానికి సంబంధించిన దళిత మహిళ మాయావతిని ముఖ్యమంత్రిని చేసి బహుజనులకు రాజ్యాధికారం చూపించిన ఏకైక రాజకీయ శాస్త్రవేత్త కాన్షిరాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ తరగతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్థి, కార్యదర్శి బి లీలావెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట్ హరినాథ్‌ల ఆధ్వర్యంలో ప్యారా లీగల్ వాలెంటీర్లకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యారా లీగల్ వాలంటీర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్న నిరోధక చట్టం, కార్మిక సంక్షమ చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం, రెవెన్యూ చట్టం, పిల్లల సంరక్షణ చట్టం మొదలగు చట్టాల గురించి అవగాహ కల్పించినట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో తగాదాలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని ఈ తీర్పులపై అప్పీల్‌కు వీలులేదని చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి ఇప్పించడం జరుగుతుందన్నారు. లీగల్ సర్వీసెస్ సేవలను గురించి పౌరులందరికి ప్యారా లీగల్ వాలంటీర్లు అవగాహన కల్పించాలని కోరారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి కబర్థి

# ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగురవేయడమే ధ్యేయం..


వైకుంఠం దంపతులను సత్కరిస్తున్నా నాయకులు,


నాయకులతో ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

**ఆలూరు(హొళగుంద), మేజర్ న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడమే ధ్యేయమని ఆలూరు టీడీపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,శివప్రసాద్ లు అన్నారు. గురువారం మొలగవల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి బంగారు పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా టీడీపి నాయకులు, కార్యకర్తలు వచ్చి వైకుంఠం దంపతులు కు శాలువా కప్పి పూలమాలతో భారీ గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా టీడీపి నాయకులు,పెద్దలు అందరూ కలిసి పరిస్కారం చేసుకోవాలని అన్నారు.అనంతరం బంగారు పటేల్ యాదవ్ మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి వెంట ఉండి గ్రామంలో, మండలంలో పార్టీ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడిగుడ్ల రామకృష్ణ,మాణిక్య,డాక్టర్ బజారి,మాణిక్య రెడ్డి,గోపాల్,నరసింహులు,వార్డు మెంబర్లు ఐకాంత్, జలందర్,మాజీ మెంబర్ లు మురళి,చంద్ర,శేకు, ఉసేన్,హాజీ,నరసప్ప,లింగన్న లు పాల్గొన్నారు.

# ఆర్.అండ్.బి శాఖ ఉన్నతాధికారులతో మంత్రి బి.సి సమీక్షా సమావేశం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఆర్.అండ్.బి శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి గురువారంనాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపుగా 2500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిపై చీఫ్ ఇంజనీర్‌స్థాయి అధికారుల పర్యవేక్షణ చేపట్టాలని పూర్తిగా పాడైన ధ్వంసం అయిన రహదారులకు ప్రాధాన్యత క్రమంలో మూడు గ్రూపులుగా ఎంపిక చేయాలని తెలిపారు. గతంలో ఎన్.డి.బి మరియు సి.ఆర్.ఐ.ఎఫ్ క్రింద రద్దయిన 650 కిలోమీటర్ల పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలో ఎన్.డి.వి కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు చేపట్టడం ద్వార మిగిలిన పెండింగ్ పనులను చేపట్టడానికి వారు ఆసక్తి చూపిస్తారన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై డ్రోన్స్ ద్వార సర్వే చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. పూర్తిగా ధ్వంసం అయిన


సమావేశంలో పాల్గొన్న మంత్రి బి.సి

బ్రిడ్జిలకు ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఆర్.అండ్.బి క్రింద ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి పి.పి.పి క్రింద అభివృద్ధి చేయాలని తెలిపారు. మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.అండ్.బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎం.పి క్రిష్ణబాబు, ఎపీ ఆర్టీసీ ఛైర్మెన్ ప్రగడ నాగేశ్వరరావు, ఈ.ఎం.సిలు, రామచంద్ర, వివేకానంద రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస రెడ్డి, శేషకుమార్, మాధవి, సుకన్య, నిర్మల, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.


# బెస్త మల్లికార్జునను ఘనంగా సన్మానించిన గంగపుత్ర సోదరులు

**డోన్ రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెస్త సంక్షేమం, అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్‌గా ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున నియమితులైన శుభ సందర్భంగా గంగపుత్ర సోదరులు ఆంధ్రప్రభ పాత్రికేయుడు ప్రవీణ్, తెలుగ విజయ్‌కుమార్, మనోహర్, వంశీ, రమేష్‌లు ఆయన కార్యాలయంలో గురువారం కేక్‌ను కట్ చేయించి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి బెస్త సంక్షేమం, అభివృద్ధి కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జునకు రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈయన నిష్పక్షపాతంగా సేవలు అందిస్తారని, నిరంతరం ప్రజలతో మమేకమై బెస్త కులాల వారి సమస్యలను పరిష్కరించేందుకు మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ప్రవీణ్, తెలుగు విజయ్‌కుమార్, వంశీ, రేకులకుంట మనోహర్, రమేష్, సునీల్, రాజేష్, మదన్, గోసానిపల్లె హరి, గోసానిపల్లె రాజు, గంగపుత్ర సోదరులు పాల్గొన్నారు.


బెస్త మల్లికార్జునను సన్మానించిన గంగపుత్ర సోదరులు

# మూలన పడ్డ కునిశస్త్ర చికిత్స పరికరాలు

**గూడూరు మేజర్ న్యూస్:** కొన్నేళ్లుగా గూడూ రు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో కుటుం బ నియంత్రణ చికిత్సలు నిలిచిపోవడంతో వైద్య పరికరాలు మూలన పడి మగ్గిపోతు న్నాయి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే వైద్యులు లేకపోవడంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయిం చుకునేందుకు గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరేళ్ల కిందట ఆసుపత్రిలోనే వైద్య అధికారులు కుని ఆప రేషన్లు చేసేవారు. అయితే కొన్ని ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు వికటించి మహిళలు చనిపోయిన సంఘటనల కారణంగా ప్రభుత్వం కేంద్రాల్లో కుని ఆపరేషన్లను నిషేధిం చింది. డిజి ఓలు ఉన్న ఆసుపత్రుల్లోనే కుని ఆపరేషన్ల ఏర్పాటుకు అనుమతినిచ్చింది. దీంతో సిహెచ్సీ, ఏరియా ఆసుపత్రి, జనర ల్ ఆసుపత్రుల్లో మాత్రమే కుని చికిత్సలు జరుగుతున్నాయి. గతంలో స్థానిక పి హెచ్ సిలో కుని చికిత్సలకు ప్రత్యేకమైన భవనం, యంత్ర పరికరాలు ఉండటంతో ప్రతివారం 6 నుంచి 10 వరకు వైద్యులు చికిత్సలు అందించేవారు. ప్రభుత్వ చర్యల కారణంగా రద్దు కావడంతో సి.బెళగల్, గూడూరు మండలాల గర్భిణీలు, బాలింతలు చికిత్సల కొరకు దూర ప్రాంతాలకు వెళ్లేందు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు పట్టణంలో 30 వేలకు పైగా జనాభా ఉన్నా ఆసుపత్రి మాత్రం ఆరు పడకలకే పరిమిత మైంది. ఆసుపత్రికి పట్టణ ప్రజలే కాక గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్య చికిత్సల కొరకు అధికంగా వస్తున్నారు. కావున ప్రజా ప్రతినిధులు వైద్య సమస్యలపై దృష్టి సారించి ఆసుపత్రిలో కుని ఆపరేషన్లు కొనసాగించేందుకు డిజిఓ ఏర్పాటు,, ఆరు నుంచి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని గర్భిణీలు, బాలింతలు, ప్రజలు కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com



# శక్తియాప్‌ను సద్వినియోగం చేసుకోండి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళలు, విద్యార్థినీలు శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ విజయలక్ష్మి అన్నారు. గురువారం నగరంలోని కృష్ణానగర్‌లోని భాష్యం ఇం.మీ స్కూల్‌లో హెడ్ కానిస్టేబుల్ ఎస్‌ఎం బాషా, కానిస్టేబుల్ బి చిన్నరాజులు శక్తియాప్‌పై ఉపాధ్యాయులు, విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద, అత్యవసర సమయాల్లో శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మొదటగా వాట్సప్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఈ యాప్‌ను ఏ విధంగా వాడాలో వారికి తెలియజేశారు. బాల్య వివాహాలకు 1098, సైబర్ నేరానికి 1930, అత్యవసర సమయాల్లో 112, 181లకు డయల్ చేసినా, మెసేజ్ పంపినా పోలీసులు స్పందిస్తారన్నారు. అలాగే 7993 485111కు కాల్ చేసినా పోలీసులు వెంటనే స్పందించి రక్షణ కల్పిస్తారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.


శక్తియాప్‌పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# రాహుల్ సారథ్యంలో కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారు

**:- ఏఐసిసి సెక్రటరీ, ఏపి కాంగ్రెస్ ఇంచార్జ్ గణేష్ కుమార్ యాదవ్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజలు రాహుల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పాలన కోరుకుంటున్నారని ఏఐసిసి సెక్రటరీ, ఏపి కాంగ్రెస్ ఇంచార్జ్ గణేష్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న బిజెపి పాలనలో దేశ ప్రజలు విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, బిజెపి కుట్రలను బయట పెడుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తూ బిజెపిని గద్దె దింపేందుకు కాంగ్రెస్ పార్టీ రావాలని కోరుకుంటున్నారన్నారు. ఏపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి మాట్లాడుతూ రాహుల్‌గాంధీకి మద్దతుగా ఓట్ల దొంగ గద్దె దిగు అనే నినాదంతో సంతకాల సేకరణ చేపట్టాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్న గణేష్ కుమార్ యాదవ్, మస్తాన్‌వలిలను శాలువా, పూలమాలతో సన్మానించారు. తదనంతరం అన్ని నియోజకవర్గాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. నాయకుల అభిప్రాయాలు, పార్టీ అభివృద్ధి చేపట్టవలసిన సలహాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఇంచార్జ్ లక్ష్మి నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, యూత్‌కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు కె బాబురావు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర ఇంచార్జ్ గణేష్ కుమార్ యాదవ్


సంతకాల సేకరణ చేస్తున్న రాష్ట్ర నాయకులు

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా


చెక్‌పాయింట్‌ల వద్ద తనిఖీలు చేస్తున్న పోలీసులు


లాడ్జిలో తనిఖీ చేస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా కర్నూలులో దేశ ప్రధాని మోడీ పర్యటన సందర్భంగా గురువారం ప్రజల భద్రత, రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి నేరాలు జరుగకుండా గస్తీని పటిష్టం చేశామని, పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ తెలిపారు. **లాడ్జిలు, చెక్‌పాయింట్‌ల వద్ద తనిఖీలు :** ప్రధానమంత్రి రాక సందర్భంగా భద్రత కారణాల దృష్ట్యా కర్నూలు నగర సరిహద్దు, ప్రధాన మార్గాలలోని చెక్‌పాయింట్‌ల వద్ద, లాడ్జీలలో పోలీసులు తనిఖీలు నిర్వహించా రు. కర్నూలు తాలుక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుల్లూరు టోల్‌గేట్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంద్యాల చెక్‌పోస్టు, 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉల్చాల రోడ్డు జంక్షన్, గుత్తి పెట్రోల్ బంకు వద్ద, ఓర్వకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని నన్నూరు టోల్‌గేట్‌ల వద్ద చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. చెక్ పాయింట్లు, లాడ్జిలలో పోలీస్ అధికారులు, స్పెషల్ పార్టీ పోలీసులు కలిసి అనుమానిత వ్యక్తులు, వస్తువులను గుర్తించడానికి పకడ్బందీ తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రధాని పర్యటించే మార్గాల్లో నిఘా నిరంతరం కొనసాగతుందన్నారు.

# ప్రధాని పర్యటనకు పకడ్బందీ భద్రత

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలులో ఈ నెల 16న ప్రధాని నరేంద్రమోడీ పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌లు పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా గురువారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు దగ్గరున్న రాగమయూరిలో బహిరంగ సభ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి సెక్టారుకు ఇంచార్జ్‌లుగా, భద్రతా పర్యవేక్షణ అధికారులుగా పోలీసు ఉన్నతాధికారులు ఉంటారన్నారు. సిఐలు, ఎస్ఐలు లైజనింగ్ ఆఫీసర్లుగా ఉంటారని, భద్రతాపరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం వినియోగించాలన్నారు. అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాలు, వివిఐపి కాన్వాయ్ పర్యటించే ప్రాంతాలు, వివిఐపి గ్యాలరీలు, పబ్లిక్ గ్యాలరీలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.


జిల్లా పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ

## ఎలుకల నివారణకు అవగాహన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామంలో వరి పంటలో ఎలుకల ఉధృతి తగ్గించడానికి మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో ఎలుకలు 8 నుంచి 10 శాతం నష్టం కలిగిస్తాయని అన్నారు. పొలాల్లో ఎలుకలు బొరియలు ఉన్న ప్రాంతంలో రైతులు సామూహికంగా ఒకే రోజు ఎలుకల మందులు వాడాలని అన్నారు. బ్రొమిటీయాలోన్ 25 శాతం, నూకలలో కలుపుకొని బొరియలు ఉన్న ప్రాంతాల్లో వేయాలని అన్నారు. తద్వారా ఎలుకలు నివారించవచ్చునని అన్నారు. రైతులు సామూహికంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ నారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, వ్యవసాయ సంచాలకులు సురేష్‌రెడ్డి, గ్రామరైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి మృతిపై ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మంత్రి బి.సి



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు డ్రైవర్ రమణ తల్లి లక్ష్మీదేవి ఈరోజు మధ్యాహ్నం మరణించడంపై మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. లక్ష్మీదేవి గత కొంత కాలంగా శ్వాసకు సంబంధించిన సమస్యతో నంద్యాలలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం నాడు మరణిచింది. ప్రస్తుతం మంత్రి బి.సి విజయవాడలో ఉన్న నేపథ్యంలో ఫోన్ ద్వార రమణ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పి వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# వాటర్ ప్లాంట్ సమీపంలో సేదతీరుతున్న ప్రజలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి నంద్యాల జిల్లా గాజులపల్లె సమీపంలో తమ తల్లిదండ్రులు బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం రహదారి వెంట వెలుతున్న ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వార గాజుపల్లె నుండి వెల్లే వారు ఎంతో మంది తమ దాహాన్ని తీర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. అయితే వాటర్‌ప్లాంట్ ముందు విశాలమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయడంతో నేడు అది ప్రజలు సేదతీరడానికి కూడా ఉపయోగపడుతుంది. రాత్రి సమయంలో అటుగా వెల్లే వారు ప్రయాణంలో సేదతీరాలనుకున్న వారు ప్రయాణంలో అలిసిపోయిన వారు ఇక్కడ రాత్రిళ్లు సేదతీరుతూ బి.సి రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నారు.


వాటర్‌ప్లాంట్ ముందర నిద్రిస్తున్న ప్రజలు

# పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి


మృతి చెందిన శేగు గురువయ్య

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు మండలం తెలుగు పేటకు చెందిన శేగు అంజనమ్మ పెద్ద కుమారుడు అయిన శేగు గురువయ్య తన భార్య శేగు గంగాజనమ్మ నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడంతో అప్పటి నుండి శేగు గురువయ్య మనో వేదనకు గురై త్రాగుడుకి బానిసై తేదిః. 08.10.2025వ తేదీన రాత్రి తాను నివాసం ఉంటున్న ఇంటిపైన పురుగుల మందు త్రాగడంతో అతని కుటుంబ సభ్యులు అవుకు హాస్పిటల్ నందు చూపించగా అప్పటికే శేగు గురువయ్య మృతి చెందినాడని డాక్టర్ తెలిపారు. శేగు అంజనమ్మ పిర్యాదు మేరకు అవుకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గృహ, వ్యాపారుల శక్తి స్థిరత్వాన్ని పెంచుతుంది

**ఎమ్మిగనూరుటౌన్ ,మేజర్‌న్యూస్ :** అగ్రగామి ఎలక్ట్రిక్ టూ వీలర్ తయారీ దారుల్లో ఒకటైన "ప్యూర్"తన విస్తరణలో భాగంగాఅడుగు పెట్టిందని తెలపడానికి తమకు ఎంతో సంతోషంగా ఉందని సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యూర్ ఈవీ ఎలక్ట్రిక్ విప్లవానికి నూతన శక్తి ఎలా ఇస్తుందో.. నగర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్యూర్ పవర్ ఉత్పత్తుల పూర్తి శ్రేణి ప్రదర్శన – సుస్థిర మొబిలిటీ పట్ల ప్యూర్ యొక్క నిబద్ధతను బలపరుస్తుందన్నారు. కర్నూలు నగరంలోని చెక్ పోస్ట్– నందికొట్కూరు రోడ్డు నందు తమ సేవలను అందించేందుకు వీలుగా తమ షోరూం నందు పూర్తి స్థాయిలో ప్యూర్ ఈవీ ద్విచక్ర వాహనాలను ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఈ ప్లూటో 7 జి మాక్స్, ఈ ట్రెస్ట్ ఎక్స్ మోడల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నగర ప్రజలు అత్యుత్తమ ఎలక్ట్రిక్ రైడింగ్ అనుభవాన్ని అందించడమే తమ అంతిమ లక్ష్యం అన్నారు. ఇది గృహ, వ్యాపారుల శక్తి స్థిరత్వాన్ని అందించడానికి రూపొందించినట్లు వివరించారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని బనగానపల్లె ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారంనాడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్వచ్ఛా బనగానపల్లె కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకంపై నిషేధాన్ని విధించారు. హరిత బనగానపల్లెను సాకారం చేసుకోవడానికి ప్లాస్టిక్ కవర్లను మానివేసి సొంత సంచులను వాడాలని షాపింగ్‌కు వెల్లే ముందు వెంట సంచులను తీసుకెళ్లాలని దీని ద్వార ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ఇందులో భాగంగా పంచాయితీ సిబ్బంది దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు.



దుకాణాల వద్ద బ్యానర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

# ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన పార్టీ టీడీపీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన పార్టీ టీడీపీ ప్రభుత్వమేనని ఎంఆర్‌పీఎస్ జాతీయ అద్యక్షుడు ఆర్‌జే ప్రకాష్ మాదిగ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మంత్రి ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై గత 30 ఏళ్ళుగా తాము అలుపెరుగని పోరాటాలు చేశామని అన్నారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బయ్య, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, జిల్లా అద్యక్షులు లక్ష్మణ్, నాయకులు యల్లయ్య, రాజశేఖర్, దిబ్బన్న, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బీసీ నాయకులు నాగశేషు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యమాలకు సిద్ధం కావాలి..


మాట్లాడుతున్న దశరథరామి రెడ్డి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రైతులు తాగు, సాగు నీరుకై ప్రభుత్వంపై ఉధ్యమాలకు సిద్ధం కావాలని రాయలసీమ జల సాధన సమితి అధ్యక్షులు దశరథరామి రెడ్డి,జిల్లా అధ్యక్షులు శేషాద్రి రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండ టర్నింగ్‌లోని ఆర్ ఆర్ ఫంక్షన్ నందు పందికోన రిజర్వాయర్ కన్వీనర్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందక్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హంద్రీ నివా ద్వారా రైతులకు కూటమి రైతులకు తాగు,సాగు నీరు అందించకుంటా కేవలం ప్రచార్భాటాలు చేస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఎక్కడైనా ఏ రైతుకైనా హంద్రీ నివా కాలువల ద్వారా సక్రమంగా నీరు పంపిణీ జరుగుతుంతా అలా ఉన్న పరిస్థితులను మాకు చూపించగలిగే సత్తా ఉన్న నాయకులకు రావచ్చని సవాల్ విసిరారు. కేవలం కొన్ని పత్రికలలో రైతులకు మంచి చేస్తున్నామంటూ అబద్ధాలు చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రతి రైతు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రానున్న రోజుల్లో మనకు మన కుటుంబాలకు తాగు,సాగు నీరు చూడాలంటే పార్టీలకతీతంగా మూకుమ్మడిగా నీటి ఉధ్యమాలకు కలికట్టుగా రావాలని పిలుసునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,నారాయణ రెడ్డి,తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్,చాప ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# నీరుపయోగంగా చేతి పంపులు..!


గొల్లలదొడ్డి లో నీరుపయోగంగా మారిన చేతి పంపు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో చేతి పంపులు నిరుపయోగంగా మారి దర్శనం ఇస్తున్నాయి. ప్రభుత్వం ప్రజల అవసరాలకు నీరు అందించేందుకు బోర్లు చేతి పంపులు ఉపయోగించేవారు కానీ రాను రాను కాలక్రమేనా చేతి పంపులు కనుమరుగాయాయి. వాటితాలూకా ఆనవాలు అలాగే ఉన్నాయి. గతంలో ఈ చేతిపంపులు నీదే త్రాగటానికి అవసరానికి ఉపయోగించేవారు. ప్రస్తుతం వీటి వినియోగం తగ్గి విద్యుత్‌తో ఆడే బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. చేతి పంపులు మాత్రం నీరుపయోగంగా వృధాగా మిగిలిపోతున్నాయి. కొన్నిచోట్ల అక్రమార్కుల అవసరాలకు ధనముగా మారుతున్నాయి. ప్రభుత్వ అధికారులు మండలంలో నీరుపయోగంగా ఉన్న చేతిపంపు బోర్లను వినియోగంలోకి తెచ్చేందుకు ఆలోచన చేయాలని వాటిస్థానంలోనే విద్యుత్ మోటర్లను బిగించి మోటర్ సాయంతో ప్రజల అవసరాలకు,పసు సంపదకు నీరు అందించవచ్చన్ని,దీనిపై అధికారులు దృష్టిపెట్టి మండల వ్యాప్తంగా పనికిరాని చేతిపంపులను గుర్తించి అందులో నీటిని ప్రజలకు అందించేందుకు మోటార్లను అమర్చి వినియోగం లోకి తీసుకు రావాలని ప్రభుత్వానికి ధనవ్యయం తగ్గించాలనిపలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దుమ్ము.. రేగుతుంది..!

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో ప్రధాన రహదారులు ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో ఇసుక రీచ్ లు ఉండడంవల్ల భారీ వాహనాలు నిత్యం రద్దీగా రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ వాహనాలు రాకపోకలు సాధించడం వల్ల కెపాసిటీకి మించి ఇసుకను తరలించడం వల్ల రహదారులు పూర్తిగా ధ్వంసంమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వానికి ఒకపక్క ఇసుకనుండి ఆదాయం వస్తున్న మరోపక్క రహదారులు ధ్వంసమై తీవ్ర అంతరాయం ధన నష్టం కలుగుతుంది. మొన్నటి వరకు భారీవర్షాలతో రోడ్లన్నీ భారీ వాహనాల రాకపోకల ప్రభావం వల్ల భారీ గుంతలుగా ఏర్పడిన రోడ్లు ..ఇప్పుడేమో భారీ వాహనాల రాకిడికి దమ్ము రేగుతోంది, వీటి వెనక వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు దుమ్ము కమ్ముకోవడం వల్ల కళ్ళని దుమ్ముతో మూసుకుపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది,కావున అధికారులు ఇసుక వాహనాలపై చర్యలు తీసుకొని రోడ్లపై కనీసం నీటినిజల్లిదుమ్మునులేకుండాచర్యలుతీసుకోవాలనిప్రజలుఅభిప్రాయంవ్యక్తం చేస్తూఉన్నారు.


రోడ్లన్నీ దుమ్ము రేపుకుంటూ వెళ్తున్న ఇసుక వాహనం

# వైసీపీ చీప్ రాజకీయాలకు టీడీపీ చెక్



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం అంబేద్కర్ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అధ్యక్షతన నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, జిల్లా నాయకులు కలిసి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల చిత్తూరు జిల్లా దేవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు నిప్పుపెట్టిన ఘటనను టీడీపీ తరపున ఖండిస్తున్నామని, వైసీపీ నేతలు చేస్తన్న చెత్త రాజకీయాలకు నిదర్శనం అని ఫిరోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడం వంటిదన్నారు. వైసీపీ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మరలించడానికి చీప్ రాజకీయాలు చేస్తోందన్నారు. కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోనెగండ్లలో తెదేపాకు "షాక్"..!!

★51 కులుంబాలు వైకాపాలో చేరిక
★జగనన్న పాలనలో ఇంటింటిటా సంక్షమమే


పార్టీలో చేరిన వారితో బుట్టా దంపతులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** అధికార టిడిపికి బిగ్ షాక్ తగిలింది.. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల మండలంలో 51 కుటుంబాలు తెదేపాను వీడి వైకాపాలో చేరారు. గురువారం వైకాపా కన్వీనర్ బుట్టారేణుక పార్టీ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైకాపాలో చేర్చుకున్నారు. గోనెగండ్ల మండల పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నాగేష్ నాయుడు ఆద్వర్యంలో పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన కందనూలు వెంకటేష్, కురువ రవికుమార్, పలుకూరు శివ, కొమ్ముల శేఖర్, కురువ శ్రీనివాసులు, కురువ రాముడు, హరిజన సుధాకర్, హరిజన బాస్కర్ , కురువ వెంకటేష్, కురువ పరమేష్, మంగలి సోమన్న, హరిజన ప్రవీణ్, బోయ విష్ణుకుమార్, హరిజన చిన్నదుబ్బన్న కుటుంబాలతో పాలు మరో 41 కులుంబాల వారు తేదేపాను వీడి వైకాపాలో చేరినట్టు వెల్లడించారు. 2019 నుండి ఐదేళ్లలో కరోనా మహమ్మారి ఉన్నా ఇంటింటా సంక్షేమం అందించిన జగనన్నను ముఖ్యమంత్రిగా చెయ్యాలనే సంకల్పంతో వైకాపాను బలోపేతం చేస్తామన్నారు. దీంతో అధికార టిడిపికి ఎదురుదెబ్బ తగిలంది అనే చెప్పాలి. పార్టీలో చేరిన వారికి ఇక్కడ సముచిత స్థానం ఉంటుందని ,జగనన్నను 2029లో సిఎం చేసుకుంటే మనకున్న కస్టాలతో పాటు నస్టాలను సరిచేసుకుందాం అంటూ బుట్టా రేణుక పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ , కెఆర్ మురారిరెడ్డి, బిఆర్ బసిరెడ్డి, దొరబాబు, ఉరుకుందరెడ్డి, దేవేంద్ర, రాజారెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

**బాబు మోసాల పాలన వద్దు .. జగనన్న సంక్షేమ పాలనే ముద్దు** :చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చెయ్యడం జరుగుతుందని అలాంటి పాలన మనకొద్దు.. జగనన్న సంక్షేమాభివృద్ధి పాలనను తెచ్చుకుందాం అని వైకాపా ఎమ్మిగనూరు కన్వీనర్ బుట్టారేణుక పిలుపునిచ్చారు. పట్టణంలోని 28 వార్డులో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఎన్ బ్రాండ్ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆరోపించారు. మంగళవారం అప్పులతో రాష్ట్రాన్ని ఏడిదిన్నరకే ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మారుస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ సామాజిక వర్గం సైనికుల్లా పనిచేసి వైసీపీ విజయానికి కృషి చేయాలి

– నంద్యాల జిల్లా ఎస్సీసెల్ జిల్లా స్థాయి సమావేశం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న ఎస్సీ వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించిన వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు మరోసారి జగన్‌ను సీఎంగా చేసుకొనేందుకు ప్రతి ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు సైనికుల్లా పనిచేసి విజయానికి కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి అధ్యక్షతన నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా వైయస్సార్ సీపీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, నందికొట్కూరు వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ దారసుధీర్‌కుమార్‌లు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్‌బాబు పాల్గొనగా డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, డాక్టర్ వైయస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, డాక్టర్ సుధీర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్‌బాబు, ఉపాధ్యక్షుడు కనకరాజు, జిల్లా ఎస్సీసెల్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న ఎస్సీ వర్గాన్ని అభివృద్ధి చేసేందుకు రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించిన వైయస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు మరోసారి జగన్‌ను సీఎంగా చేసుకొనేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కూటమి నేతల మోసపు హామీలను, బూటకపు వాగ్దానాలను నమ్మి అధికారం కట్టబెట్టామని తెలిపారు రాష్ట్రంలో డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై దళితులపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు నమోదు చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు దళిత వ్యతిరేకి అని దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని దళితులను అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం దళితులు గ్రహించాలన్నారు. ఎస్సీ సెల్ వర్కింగ్ అధ్యక్షురాలు లావణ్య, నంద్యాల, నందికొట్కూరు, బనగానపల్లె, డోన్, పాణ్యం జిల్లా అధ్యక్షులు, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైస్ చైర్మన్ పాంషావలి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి

# ఎమ్మెల్యే కోట్లకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రపల్లె గ్రామప్రజలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న పెద్దలు గౌరవనీయులు డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి రైతుల కోసం ఇచ్చిన మాట నెరవేర్చారని, అలాగే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మినారాయణయాదవ్ చొరవతో చంద్రపల్లి గ్రామ చెరువుకు నీటిని తెప్పిస్తామని హామిచ్చిన మాట నెరవేర్చినందుకు చంద్రపల్లె గ్రామ చెరువు కింద ఉన్న గ్రామాల రైతులు, పెద్దలు ఎమ్మెల్యే కోట్లకు గురువారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్రపల్లి జి.లక్ష్మినారాయణయాదవ్, బీజేపి మండల అధ్యక్షులు కేవి.దామోదర్‌నాయుడు, ఆదినారాయణ, హుస్సేనాపురం టిడిపి నాయకులు తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి, జనార్ధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.


చెరువుకు నీటిని విడుదల చేసిన రోజు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల (ఫైల్‌ఫోటో)

# తూతూ మంత్రంగా పల్లె పండుగ కార్యక్రమం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాలు తూతూ మంత్రంగా సాగుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం నీరు గారింది. గురువారం మండలంలోని పల్లె పండుగ పేరుతో గోకుల షెడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేపట్టాలని ఎంపీడీవో మేరీ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గురువారం గూవలకుంట్ల, జి.వీరాపురం, గోకవరం, కొత్తపల్లిలో కార్యక్రమాలు జరగాల్సి ఉండగా కేవలం పాలెం చెరువు గూడెంలో ఐటీడీఏ ఏపీవో రాజు నాయక్, సర్పంచ్ మశమ్మతో కలిపి గూడెంలో గోకుల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. మిగిలిన గ్రామాల్లో ఎక్కడా ఈ కార్యక్రమం నిర్వహించలేదు. భూమి పూజ జరిగిన పాలెం చెరువులోనూ మండల స్థాయి అధికారులు గానీ, కూటమి నాయకులు గానీ కార్యక్రమంలో పాల్గొనకపోవడం విమర్శలకు తావిస్తోంది. పల్లెపండుగ కార్యక్రమానికి తమకు ఏలాంటి సమాచారం ఇవ్వలేదని స్థానిక నాయకులే చర్చించుకుంటున్నారు.

సూర్య www.suryaa.com
శుక్రవారం | 10 అక్టోబరు 2025

## ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నాయకులు మారడం లేదు

**- రాష్ట్ర మంత్రి టి.జి భరత్ - అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్పూర్తి అన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే తప్పుచేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ నేతల ఆగడాలన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

**-ఇన్ ఫ్లో 82,360 క్యూసెక్కులు -అవుట్ ఫ్లో 66,068 క్యూసెక్కులు**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల,హంద్రీ ప్రాజెక్టుల ద్వారా 82,360 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 5 వేల క్యూసెక్కులు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600క్యూసెక్కులు,హెచ్ఎన్ఎస్ఎస్‌కు 2,830 క్యూసెక్కులన్నిటిని విడుదల చేశారు. 103 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో ఆవిరైంది. రెండు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 66,068 క్యూసెక్కుల నీటిని సాగర్ కు విడుదల చేశారు.అలాగే గడిచిన 24 గంటల వ్యవధిలో రెండు జల విద్యుత్ కేంద్రాల్లో 70,353 క్యూసెక్కుల వినియోగించుకొని 32.372 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి రెండు రాష్ట్రాలకు గ్రిడ్ కు అందించారు.ప్రస్తుతం డ్యామ్ నీటిమట్టం 884.60 అడుగులు..నీటి నిల్వ సామర్థ్యం 213.4011 టీఎంసీలుగా నమోదైంది.

## అన్నా క్యాంటీన్‌ను ఆకస్మీక తనిఖీ చేసిన కలెక్టర్



భోజనాల నాణ్యత గురించి తెలుసుకుంటున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ కార్యాలయం వద్దనున్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి గురువారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా, రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా వండిన పదార్థాలను పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరైన సమయానికి అన్న క్యాంటీన్ తెరవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

## కోట్ల దంపతులను కలిసిన శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు లక్ష్మేశ్వరీ

**డోన్,మేజర్‌న్యూస్:** శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నూతనంగా ఎన్నికైన లక్ష్మేశ్వరి గురువారం డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మలను శాలువా వేసి, పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోట్లను మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యురాలు, టిడిపి నాయకులు

## నంద్యాలలో విజిలెన్స్ అధికారుల దాడులు



తనిఖీలు చేస్తున్న అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో ఉమ్మడి కర్నూలు జిల్లా విజిలెన్స్ అధికారులు గురువారం రసాయనిక ఎరువుల విక్రయాల షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ వ్యవసాయాధికారి విశ్వనాథ్, మండల వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నంద్యాల నూనెపల్లెలో ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. వెంకటసునీల్ ట్రైడర్స్, శేగు శ్రీనివాసులు అండ్ బ్రదర్స్, హర్షిత ఎంటర్ ప్రైజెస్ దుకాణాలలో యూరియా, డీఏపీ ఎరువులను గరిష్ట చిల్లర ధర కంటే అధికంగా అమ్ముతున్నారని 147 బస్తాలు రూ.39,175 యూరియా, డీఏపీ 229 బస్తాలు రూ.3,09,150 విలువగల స్టాక్‌ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ఎఫ్‌సీవో ప్రకారమే వ్యాపారం నిర్వహించాలని, లేనియడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఓ ఇంట్లో చిరుతపులి గోరు..కణితి కొమ్ము లభ్యం

**-శ్రీశైలం ప్రాజెక్టులో సబ్ డి.ఎఫ్.ఓ భబిత ఆధ్వర్యంలో ఆకస్మీక తనిఖీలు**
**-పాత సున్నిపెంటకు చెందిన ఓ వ్యక్తి ఇంట్లో స్వాధీనం చేసుకున్న చిరుతపులి గోరు, కణితి కొమ్ము, పలు సిమ్ కార్డులు**
**-నిందితుడి పై పలు అటవీ శాఖ చట్టాల కింద కేసు నమోదు**
**-వన్యప్రాణుల శరీర భాగాలను కలిగి ఉంటే కఠిన చర్యలు తప్పవన్న అటవీ శాఖ**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో అడవి జంతువుల అవశేషాలైన చిరుతపులి గోరు, కణితి కొమ్మును అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ విగ్నేష్ అప్పావ్ (ఆత్మకూరు) వారికి అందిన రహస్య సమాచారం మేరకు పాత సుండి పెంటలో నివాసం ఉంటున్న వై.చెన్నారెడ్డి ఇంటిలో ఓ చిరుతపులి గోరు, కణీతి కొమ్ము దొరకడంతో వాటిని స్వాధీనపరుచుకున్నారు.అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం1972 ప్రకారం నేరం అయితే పట్టుబడిన వై.చెన్నారెడ్డిపై అటవీ శాఖ పలు చట్టాల కింద కేసు నమోదు చేసి అధికారులు జంతువు అవశేషాలను స్వాధీన పరుచుకున్నారు.నిందితుడికి 41 నోటీస్ విచారణకు హాజరు అవ్వాలంటే రేపటి వరకు గడువు అడిగినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆటవిశాఖ సబ్ డీఎఫ్ఓ బాబిత,రేంజర్ పరమేశ్వరులు గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ..ఎవరైనా తమ తమ ఇంటిలో వన్యప్రాణులకు సంబంధిం చిన అవశేషాలు అనగా జంతు చర్మాలు, కొమ్ములు,గోర్లు, దంతాలు వంటివి ఉండ కూడదని ఒకవేళ అలాంటివి కలిగి ఉంటే స్వచ్ఛందంగా అటవీ శాఖ అధికారులకు వాటిని అప్పగించాలన్నారు.అలా కాకుండా వాళ్ళ దగ్గర పెట్టుకొని మాకు అప్పజెప్ప కుండా ఉంటే మాకు ఏదైనా సమాచారం వచ్చే దాడులు చేసి వన్యప్రాణుల శరీర భాగాలను కానీ స్వాధీనం చేసుకుంటే అప్పు డు కచ్చితంగా సంబంధిత బాధితులు బాధితులపై కఠినమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించా రు.డిప్యూటీ రేంజర్ బషీర్ అహ్మద్,సెక్షన్ ఆఫీసర్స్ మదన్ కుమార్,జయరాజు,బీట్ ఆఫీసర్స్ దర్గయ్య తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న పవిత్రోత్సవాలు







**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో పవిత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం నిత్య పూజ అనంతరం యాగశాలలో ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం హోమం నిర్వహించారు. అహోబిలం మఠం 46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులైన శ్రీ ప్రహ్లాద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను పట్టు వస్త్రాలు పూలమాలలతో పాటు పవిత్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహించారు.

**ప్రహ్లాద వరద స్వామికి మకర తోరణం అందచేత :** దిగు అహోబిలం లో వెలసిన శ్రీ ప్రహ్లాద వరద స్వామికి టీవీఎస్ అధినేత సుందర రాజన్ మకర తోరణం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నల్లమల అరణ్యంలో వెలసిన లవణారసింహ క్షేత్రాలను జీర్ణోధారణ చేసి మహా సంప్రోక్షణం కార్యక్రమం నిర్వహించడంలో టీవీఎస్ అధినేత ప్రముఖ పాత్ర ఉందన్నారు. 2024 జూలై మాసంలో దిగువ అహోబిల ఆలయం జీర్ణోద్ధరణ గావింపబడి మహా సంప్రోక్షణ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు.

## ట్రస్టుపై తప్పుడు ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తాం

- **శ్రీ లక్ష్మీనరసింహ (ఉరుకుంద ఈరన్న స్వామి) సేవా సంఘం ట్రస్ట్ యాభై ఏళ్లుగా నిస్వార్థ సేవలందిస్తోంది**
- **ట్రస్ట్ అధ్యక్షుడు టీజీ శివరాజు వెల్లడి**
- **ట్రస్టుకు సంబంధంలేని టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ లను వివాదాల్లోకి లాగడంపై మండిపాటు**



మాట్లాడుతున్న శ్రీ లక్ష్మీనరసింహ( ఉరుకుంద ఈరన్న స్వామి) సేవా సంఘం ట్రస్ట్ సభ్యులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'ఉరుకుంద ఈరన్న స్వామి భక్తులకు గడిచిన50ఏళ్లుగాఎంతో నిస్వార్థంగా సేవలందిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ (ఉరుకుంద ఈరన్న స్వామి )సేవా సంఘం ట్రస్టుపై తప్పుడు ప్రచారాలు చేసేవారిపై పరువు నష్టం దావా వేస్తాం' అని ఆ ట్రస్ట్ అధ్యక్షుడు టీజీ శివరాజు హెచ్చరించారు. గురువారం స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మందిరంలో ట్రస్టు కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆ మధ్య ఓ పత్రికలో ట్రస్టుపై వచ్చిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీ తిమ్మయ్య శెట్టి వారి సహచరులు 1976 సంవత్సరంలో శ్రీ లక్ష్మీనరసింహ( ఉరుకుంద ఈరన్నస్వామి)సేవా సంఘం ట్రస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాతల సహకారంతో ఉరుకుంద గ్రామంలో పెద్ద ఈరన్న, చిన్న ఈరన్నల నుంచి రెండు ఎకరాల 97 సెంట్లు భూమిని సరైన పత్రాలతో సక్రమ పద్ధతిలోనే కొనుగోలు చేసి కోసిగిలో రిజిస్ట్రేషన్ చేయించామని వెల్లడించారు. భవిష్యత్తు భక్తుల సౌకర్యార్థం, వసతుల కల్పన అదేవిధంగా ఈ సేవా సంఘంలో పనిచేస్తున్న వ్యక్తులకు జీవనోపాధి కుటుంబ పోషణ కల్పించడమే ఈ ట్రస్టు యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి యేటా ఈ ట్రస్టుకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలను, ఖర్చులను కూడా ఆడిట్ చేస్తున్నామని చెప్పారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా తమ స్వార్థ రాజకీయాల కోసమే కొంతమంది వ్యక్తులు కొన్నేళ్లుగా తమ ట్రస్టుపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కొనుగోలు చేసిన భూమి ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి గాని అదేవిధంగా ప్రభుత్వానికిగాని ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ ట్రస్ట్ కు మాజీ మంత్రి టీజీ వెంకటేష్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ లకు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. కుల మతాలకతీతంగా ఎన్నో దానధర్మాలు చేసిన చరిత్ర కలిగిన టీజీ కుటుంబంపై బురద రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. మొన్న జరిగిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో వాల్మీకి భవన్ నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ తన సొంత నిధులు కోటి రూపాయలను ప్రకటించిన సంగతిని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ఈ ట్రస్ట్ పైనా, టీజీ కుటుంబంపైన అసత్యపు ప్రచారాలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు యాదగిరి ఈరన్న శెట్టి, కార్యదర్శి సాకరే మారుతీ రావు, యాదగిరి శ్రీనివాసులు, అశ్వత్థం సుబ్రహ్మణ్యం, ఉరుకుంద గ్రామ వాసులు పాల్గొన్నారు.

## కేజీబీవీ స్కూలులో బేటీ బచావో బేటీ పడావో

**ఆస్పరి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆస్పరి కేజీబివి స్కూలులో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. గురువారం పిల్లలకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఆటలపోటీల్లో గెలిచిన విద్యార్థులకు సీడీపీఓ బహుమతులు పంపిణీ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్లు పద్మావతి, సునీత, ఎఎన్ఎం, పాల్గొన్నారు.